# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 14 జనవరి, 2026 | పేజీలు : 08




### కెసిఆర్ నాటిన మొక్కకు వైరస్... ఎండిపోతున్న యాప చెట్టు

తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం పేరుతో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో 2016జులై 8వ తేదీన 65వ జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాటి మొక్కలు ప్రస్తుతం చెట్లుగా ఎదుగుతున్నవి కానీ కెసిఆర్ స్వయంగా నాటిన యాప చెట్టుకు వైరస్ సోకి ఎండిపోతుంది.

– జిల్లా యాదయ్య ప్రజాపక్షం జిల్లా స్టాపర్, నల్లగొండ



# సందడి లేని సంక్రాంతి

**వినపించని హరిదాసుల గొంతు**
**కనిపించని డూ డూ బసవన్నలు**

ప్రజాపక్షం/సూర్యాపేట : నాడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే పల్లెల నుండి పట్టణాల వరకు వారం రోజుల ముందునుండే సందడి వాతావరణం నెలకొనేది. మూడు రోజులపాటు ముచ్చటగా జరుపుకునే సంక్రాంతి పండుగ నేడు కళ తప్పింది. రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, డూ డూ బసవన్నల నృత్యాలు, కోడి, ఎడ్ల పందాలు, గాలిపటాల ఎగురవేత, కొత్త అల్లుళ్ళు, బంధువులతో ఇళ్ళంతా కలకలలాడేది. మరోపక్క పిండివంటల గుమగుమలు, రకరకాల వంటకాలు చేసేవారు. కాని అవి ఏవి కనిపించకపోవడంతో సంక్రాంతి సందడి లేకుండా పోయింది.

సంక్రాంతి పండుగను ప్రజలు ఆది నుండి ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. మూడు రోజుల పాటు ఈ పండుగ పల్లెల నుండి పట్టణాల వరకు మొదటి రోజు తరువాయి 2లో...



# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ప్రజాపక్షం/డిండి : డిండి ఎత్తిపోతల పథకం కింద భూసేకరణ, పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం డిండి రిజర్వాయర్‌ను సందర్శించారు. డిండిలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో డిండి ఎత్తిపోతల పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్‌కుమార్‌లు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ మూడు లక్షల 41వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను రూ. 6190కోట్లతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్అండ్ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు రూ. 4450కోట్లు చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు. హెడ్ వర్క్‌కు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకున్నందున పనులు ఊపందుకున్నాయని, 7 ప్యాకేజీలలో ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులలో భాగంగా అక్కడడక్కడ భూ సేకరణ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ భూసేకరణ చెల్లింపులు, పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలన్నింటిని తనకు

తరువాయి 2లో...



# అరైవ్, అలైవ్ నినాదంతో పోలీసుల బైక్ ర్యాలీ

### పాల్గొన్న జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్




# ఉడుపి హోటల్‌లో.. సాంబార్‌లో జెర్రి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఉడుపి అంటేనే సాంబార్‌కు యమా ఫేమస్. అందులోనూ పట్టణంలోని హైద్రాబాద్ రోడ్‌లో గల ప్రసాద్ ఉడుపి హోటల్ ఎన్నో ఏళ్లుగా ఎంతో పేరున్న హోటల్ అలాంటి హోటల్‌లో సాంబార్‌లో జెర్రి హల్చల్ చేసింది.డ్రైనేజ్‌లో ఉండాల్సిన ఆజెర్రీ కాస్తా సాంబార్‌లో ప్రత్యక్షమైంది. ఉదయం ప్రసాద్ హోటల్‌లో ఓ కస్టమర్ సాంబార్ ఇడ్లీ ఆర్డర్ ఇచ్చాడు. అందులోనూ కళ్ళ ముందు వేడి వేడి సాంబార్‌తో ఇడ్లీ తినేశాడు. అంతా అయిపోయాక అడుగుకు ఓజెర్రి మాత్రమే మిగిలింది. అది వేడివేడి సాంబార్‌లో రంగు మారిన కొత్తిమీర అనుకుని దాన్ని కూడా స్పూన్‌తో లాగించేద్దామనుకున్నాడు. తీరా నోటి దగ్గరి కొచ్చేసరికి.దాని కోరలు చూసి తిన్నది మొత్తం నోట్లోకి తెచ్చుకున్నాడు.

**సాంబార్‌లో(జెర్రీ)ఉన్నట్లు ఫిర్యాదు.. హోటల్‌లో తనిఖీ**

హైదరాబాద్ రోడ్డులోని శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్లో సాంబార్‌లో(జెర్రీ)ఉన్నట్లు బాధితులు టూటౌన్ పోలీస్ స్టేషన్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి తరువాయి 2లో

## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అవార్డు జారీ చేసినప్పటికి ఇంకా ఎక్కడైనా చెల్లింపులు జరగని చోట త్వరగా పూర్తిచేయాలన్నారు. భవిష్యత్తు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులపై కూడా పూర్తి వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్, ఎస్ఐలకు సన్మానం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ ముత్యాల అంజయ్య తాహసిల్దార్, ఎస్సైలను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరాలంటే రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సన్మానం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అధికారులు గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## గృహజ్యోతి పత్రాలు అందజేత

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య నాయకత్వంలో గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్ సబ్సిడీ పత్రాలను తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బాలయ్య, వార్డు సభ్యులు రాజు, లైన్ మెన్ శేఖర్‌రెడ్డి, బిక్షపతి, బాల్ శెట్టి, అశోక్, రమేష్, ఉప్పలయ్య ఉన్నారు.

## వార్డుకు రెండు పోలింగ్ కేంద్రాలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపల్ ఎన్నికలకు రెండు వార్డులకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున 13 వార్డులకు గాను 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ అంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ 2వ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో పోలింగ్ స్టేషన్లు ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో 3, రేవనపల్లి ప్రాథమిక పాఠశాలలో 3, పోచంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 18, సీతవాణి గూడెం ప్రాథమిక పాఠశాలలో 1, నారాయణగిరి ప్రాథమిక పాఠశాలలో 1 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓటర్ల డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మునిసిపల్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు.

## పెండింగ్ భూసేకరణ వివరాలు సమర్పించాలి



**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి:** బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి,చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నార్కెట్‌పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్, పంపు హౌస్‌లను పరిశీలించారు. ముందుగా బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ చేరుకున్న జిల్లా కలెక్టర్ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, ఇప్పటివరకు అయిన పనులు,పెండింగ్ భూసేకరణ, ఇప్పటివరకు భూసేకరణకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు, నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పంపుహౌస్‌ను పరిశీలించి వివరాలను కనుక్కున్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, డిఇలు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# సందడి లేని సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

భోగి, రెండవ రోజుమకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ జరుపుకుంటారు. భోగి రోజు తెల్లవారుజామున లేచి ఇంటి ముందు భోగి మంటలు వేయడం జరుగుతుంది. ఇంట్లోని పాత వస్తువులు ఇందులో వేసి కాల్చుతారు. దీంతో చెడు అలవాట్లను, నెగిటివ్ ఏనర్జి తొలగించి కొత్త జీవితానికి ఆహ్వానం పలికే పవిత్ర ఆచారంగా చెప్పుకుంటారు. ఉత్తరాయణంలో సుఖ సంతోషాలతో, సానుకూల శక్తితో ముందుకు సాగాలని దేవున్ని వేడుకోవడం జరుగుతుంది. భోగి స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్ళి తమ ఇష్టదైవాలను దర్శించుకుంటారు. రెండవ రోజు మకర సంక్రాంతిని ప్రజలు జరుపుకుంటారు. డూ డూ బసవన్నల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, ఇంటిముందు రంగు రంగుల రంగవల్లులు తీర్చిదిద్దడంతోపాటు చిన్నల నుండి పెద్దల వరకు గాలిపటాలను ఎగురవేయడం జరుగుతుంది. గుమగుమలతో పిండి వంటలు, రకరకాల వంటకాలను చేసుకొని బంధుమిత్రులతో కలిసి తినడం ఆనవాయితీ. మూడవ రోజున కనుమ ముఖ్యంగా రైతులకు సంబంధించింది. వ్యవసాయానికి సహాయపడిన పశువులను శుభ్రంగా కడిగి వాటికి పసుపు, కుంకుమలతో అలంకరించి మెడకు గజ్జెల పట్టీలు, కాళ్ళకు మువ్వలు తొడిగి కన్నబిడ్డలను చూసినట్లుగా మురిసిపోతారు.

వినపించని హరిదాసుల గొంతు

**కనిపించని డూ డూ బసవన్నలు**

మూడు రోజుల పాటు ముచ్చటగా జరుపుకునే సంక్రాంతి పండుగ సందడి లేకుండాపోయింది. దీనికి ప్రధాన కారణం పల్లెల్లో మారిన ప్రజల జీవన శైలితోపాటు కార్పోరేట్ పోకడలు, ఆర్థిక కారణాలతో ప్రజలు పండుగను జరుపుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. ప్రధానంగా పల్లెల్లో రైతులు పండించిన పంట దిగుబడి రాకపోవడం అమ్మిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకపోవడం, పట్టణాల్లో గత రెండేళ్లుగా రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోవడంతో ఆర్థిక వ్యవస్థ కుంటుబడిపోయింది. ఈ కారణాలతో చాలా మంది పండుగకు దూరంగా ఉన్నారని స్పష్టమవుతుంది. పండుగ వచ్చిందంటే వేలాది రూపాయలు ఖర్చు చేసే ప్రజలు నేడు ఖర్చుకు వెనకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉంటే సంక్రాంతి వచ్చిందంటే గతంలో హరిదాసుల కీర్తనలు, డూ డూ బసవన్నల విన్యాసాలు, పతంగుల ఎగురవేత, కోడి, ఎద్దుల పందాలు ఉండేవి. అవి ఏవి కూడా కనబడని పరిస్థితి. కేవలం ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు తప్ప ఏవికూడా కనపడని పరిస్థితి.

## అరైవ్, అలైవ్ నినాదంతో పోలీసుల బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా పోలీసులు, రవాణా శాఖ అధికారులు అరైవ్ అలైవ్ అన్న నినాదంతో మంగళవారం క్యాంపెయిన్ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ హెల్మెట్ ధరించి యువతతో కలిసి పట్టణంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. హెల్మెట్ ధరించి సీటు బెల్టు పెట్టుకోవడం మరిచిపోవద్దని, దేశంలో లక్షలాదిమంది ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని తెలిపారు. అంగవైకల్యం పొందుతున్నారని వాటిని నివారించడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈమధ్య రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. వారు ప్రమాదాలకు ఎలా గురయ్యారు దానివల్ల తమ కుటుంబాల్లో ఎలాంటి వ్యథ అనుభవిస్తున్నారు ఇతరులకు తెలియజేయడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాహుల్ రెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి సాయికృష్ణ, డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తాజ్‌పూర్‌లో ముగ్గుల పోటీలు

### విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు, మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి రూ.2500, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000 నగదు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉడుపి హోటల్‌లో.. సాంబార్‌లో జెర్రి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారి శివారెడ్డి తనిఖీ నిర్వహించారు.ఆహారం నిర్వహించే సిబ్బంది ప్రాథమిక పరిశుభ్రత నిబంధనలు పాటించకపోవడం,ఆహార పదార్థాలను నేలపై నేరుగా నిల్వ చేయడం. రవ్వ, పిండి వంటి ఆహార పదార్థాలలో అనవసర పదార్థాలు, పురుగులు పట్టి ఉండటం. అనుమతించిన పరిమితులను మించి వంట నూనెను పునర్వినియోగం చేయడం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి రికార్డులు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లోపాలు ఉన్న వినియోగానికి అనర్హమైన ఆహార పదార్థాలను అక్కడికక్కడే గుర్తించి నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. సేకరించిన ఆహార నమూనాల ప్రయోగశాల నివేదికలు ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టబడతం అని జ్యోతిర్మయి సదరు వ్యాపారులను హెచ్చరించారు.

## నూతన సర్పంచ్‌లకు శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన జిల్లాలోని సర్పంచులకు రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నాలుగు విడతలుగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎంపీడీవోలు, ఎంపీఓ ఇతర నిపుణులచే ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వబడుతుందనీ పేర్కొన్నారు. మొదటి విడత శిక్షణ ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. శిక్షణలో పాల్గొనే సర్పంచులకు నివాస వసతి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయినీ చెప్పారు. శిక్షణ సంస్థ అధికారి రాఘవేంద్రరావు, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో భాస్కర్ ఏర్పాట్లను వసతులను పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఎంపీఓ ఉన్నారు.

## బోగారంలో సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలలో ఉత్తమ ముగ్గులు వేసిన వారికి, ప్రథమ, ద్వితీయ, తృతీయతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. గంగిరెద్దుల ఆట, హరిదాస్ విన్యాసాలు, భోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రథమ బహుమతి పొందిన ఏ దేవి(ఏఎం ఎస్ రెడ్డి) రూ.5,116 నగదు బహుమతి, ద్వితీయ బహుమతి గోగు అందాలు రూ.2,116, తృతీయ బహుమతి రూ.1,016 నగదు బహుమతి, బద్దుల మధులిక, కన్సోలేషన్ బహుమతి రాపోలు భాగ్య రూ.1,016 నగదు బహుమతిద క్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగారం మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, వార్డు మెంబర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు, వివోకే, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాదులో నిందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల కోసమై సాగుతున్న పోరు దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గోసికట్టి గొంగడేసి డప్పు కొట్టి పాట పాడి రాష్ట్రానికి సాధించినటువంటి ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ చేపట్టే ఈ ధర్నాకు కళాకారులు పెద్ద ఎత్తున తల్లి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మీసాల గణేష్, ఉపాధ్యక్షులు వేముల హరికృష్ణ, గౌరవ అధ్యక్షులు మల్లం వెంకటేశం గౌడ్, పోలేపల్లి నరసింహ, పిట్టల శ్రీనివాస్, షరూపంగ గణేష్, మార్గం సత్తయ్య కుమార్, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో 15 మంది గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భాను చందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డిలు మంగళవారం నూతన వస్త్రాలను, కానుకలు అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, డైరెక్టర్లు సామ రాజేందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్ గౌతమ్, వార్డు సభ్యులు బుగ్గ సిద్ధులు, యాఖూబ్ బాబా, జూకంటి మధు, బుగ్గ నాగరాజు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/రామన్నపేట :** రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే ఉద్దేశంతో రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రోడ్డు ప్రమాదాల భద్రతలపై అవగాహన కార్యక్రమాన్ని రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి మరియు ఇన్సూరెన్స్ ధృవపత్రాలు కలిగి ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వార్డు మెంబర్, డోన్ బోస్కో స్కూల్ హెడ్మాస్టర్ జానీ మరియు పోలీసు సిబ్బంది ఎంసురేందర్(ఏఎస్ఐ)కమలాకర్, మల్లికార్జున్, సత్యనారాయణ, స్వామి, నరసింహ, ప్రవీణ్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, పండుగ సంబరాల్లో భాగంగా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ పాలక మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సంగీత, రెండవ బహుమతి సౌమ్యశ్రీ, మూడవ బహుమతి అంజలిలకు బహుమతులు అంద చేసి, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళలని ప్రోత్సహించాలని చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీత రాజు యాదవ్, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, గ్రామ సెక్రటరీ వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గుప్తాకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం గ్రామంలో నెలవైన శ్రీ గౌరీ రేణుక వాసవి బసవలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవానికి తరలిరావాలని ఆ దేవాలయం పూజారి వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వాన పత్రికను మంగళవారం హైదరాబాదులోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు అందజేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలోని శ్రీ గౌరీ రేణుక బసవలింగేశ్వరస్వామి ఆలయం 29వ వార్షికోత్సవం, 30న అన్నపూర్ణ అన్నసత్రం, వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 1, 2026 (ఆదివారం)న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్రయాగం, ప్రత్యేక పూజలు జరగనున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# అదనపు చార్జీలతో ప్రయాణికుల జేబులకు చిల్లులు

### ఎక్స్‌ప్రెస్‌లుగా మారిన పల్లెవెలుగులు






**ప్రజాపక్షం/చిట్యాల:** హైదరాబాద్ నుండి నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట తదితర పట్టణాల ప్రయాణీకుల కోసం టిఎస్ఆర్‌టిసి వారు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్పెషల్ బస్సుల పేరిట బస్సులను నడుపుతూ అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. దీంతో ప్రయాణీకుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాలలో తిరగాడే పల్లె వెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి ఎక్స్‌ప్రెస్ ఛార్జీలకు అదనంగా మరో సగం జత చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో బతుకు దెరువు కోసం వెళ్ళి స్థిరపడిన వారు పండుగకు తమ గ్రామాలకు వెళ్ళాలంటే అధిక రద్దీ దృష్ట్యా గత్యంతరం లేక ఈ బస్సులలో ప్రయాణం చేయడానికి ఆర్‌టిసి వారు నిర్ణయించిన డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. దిల్‌షుక్‌నగర్ నుండి నల్లగొండకు పల్లె వెలుగు సర్వీస్‌కు రూ.120లు, ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌కు రూ. 160 లు వసూలు చేసేవారు. కానీ పండుగ వేళ రూ. 220 వసూలు చేస్తుండటం గమనార్హం. చిట్యాల నుండి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌కు రూ. 50 ఉండగా ప్రస్తుతం రూ. 70 వసూలు చేస్తున్నారు. గ్రామాలకు తిరగాల్సిన పల్లెవెలుగు బస్సులు పట్టణం బాటలు పట్టడంతో బస్సు సౌకర్యం లేక గ్రామీణ ప్రాంత ప్రయాణీకులు ఇబ్బందులకు గురౌతున్నారు. పండుగ వరకు అదనపు ఛార్జీల మోత ఇలాగే ఉంటుందని, పండుగ తర్వాత హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళే సమయంలో కూడా అదనపు ఛార్జీలను ప్రజలు భరించకతప్పేలా లేదట.

# సృజనాత్మకతను వెలికితీయడం కోసమే ముగ్గుల పోటీలు




### యుటిఎఫ్ జిల్లా నాయకులు సంగు వనిత, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సహన

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మహిళల్లో దాగి ఉన్న శక్తిని సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే ఎస్ఎఫ్ఐ గరల్స్ కమిటీ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని యుటిఎఫ్ జిల్లా నాయకురాలు సంగు వనిత, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సహన అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో ఎస్ఎఫ్ఐ గరల్స్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా గరల్స్ కన్వీనర్ బండారు ఇందు రాణి అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. మహిళలు ఉన్నటువంటి శక్తిని సృజనాత్మక వెలికి తీయడం కోసం 30 సంవత్సరములుగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు మహిళలపై దాడులు జరుగుతున్నగాని దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైనన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతున్న మహిళలకు అండగా ఉండాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంస్థ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు. రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో చేరడం వల్లనే తాము ఈ స్థాయి వరకు వచ్చామన్నారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి మరింత చేయూత ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గరల్స్ కోకన్వీనర్లు ప్రశాంతి, భవిత, హారిక శివాని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల, కార్తీక్, ఆరే విజయ్ కుమార్, బర్ల వెంకటేష్, అజయ్ సింగ్, కొల్పుల సోహన్, కొత్త లలిత పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లును వెనక్కి తీసుకోవాలి

### ఐఎఫ్టీయూ, ఏఐకేఎంఎస్ డిమాండ్



**ప్రజాపక్షం/ఆలేరు :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలు, రైతు, కూలీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ (ముసాయిదా) బిల్లు, వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తిరగబడే పరిస్థితి తప్పదని హెచ్చరించారు. మంగళవారం మోటకొండూరు మండలం ఇక్కుర్తి, ఆలేరు మండలంలోని మందనపల్లి, టంగుటూరు, ఆలేరు గ్రామాల్లో ఏఐకేఎంఎస్, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజా వ్యతిరేక బిల్లుల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీ రామ్ జీ చట్టం పనిహక్కును బలహీనపరుస్తూ, ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే సంక్షేమ పథకంగా మార్చే ప్రయత్నమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, సిరిమర్తి నర్సయ్య, మందనపల్లి ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, ప్రజా సంఘాల నాయకులు చిర బోయిన కొమురయ్య, అయిలయాకయ్య, కుర్రి మార్కండేయ, చింతకింది సత్యనారాయణ, గాజుల వెంకటేష్, ఇరుగదిండ్ల వెంకటేష్, బుడిగె లక్ష్మయ్య, గాజుల సంతోష్, కడకంచి సిద్దులు, కర్రెస్వామి, ఉట్కూరి సురేష్, ఆర్.ఉదయ్, కడకంచి బీరయ్య, పిల్లలమర్రి లాలయ్య, నోముల రవి, కుర్రి సాయి, కడకంచి రమేష్, అయిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తాజపూర్‌లో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వ్యవసాయ కళాశాల, రాజేంద్ర నగర ప్రొఫెసర్ జయశంకర తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలంలోని తాజపూర్ గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం మంగళవారం గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు తాజపూర్ గ్రామ సామాజిక పటాన్ని ఏర్పాటు చేశారు. యాసంగిలో వరి యాజమాన్యం పాటించవలసిన మెళకువలు, ఋతువుల క్యాలెండర్, సమయధోరణి, కలుపు నివారణ పద్ధతులు, గ్రామ సమస్యలు, సాంకేతిక పహన్ని గ్రామస్తులకు మరియు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, వార్డు సభ్యులు, రైతులు, ఆర్ఏడబ్ల్యూఈపి విద్యార్థులు సాయి మధుమిత, తేజస్విని, కావ్య, కల్పనా, గీతాంజలి, సిరివల్లి పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రామన్నపేట రెండవ వార్డు సభ్యునిగా ఎన్నికైన నీర్నంల తాలూకా రామన్నపేట వాస్తవ్యులు సుర్విహరిబాబు గౌడ్‌ని నీర్నంల మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్ సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, వల్లే శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మడం, కొనడం, చట్టరీత్యా నేరం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** చైనా మాంజా అమ్మడం, కొనడం, ముఖ్యంగా వాడడం చట్టరీత్యా నేరమని తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. ఈ మధ్య జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని చైనా మాంజాను ఎవరు అమ్మవద్దని, కొనవద్దని వాడవద్దని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా చైనా మాంజాను అమ్మడం గాని చేసినట్లయితే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయబడుతుందని, చైనా మాంజాను అమ్మినట్లయితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అయ్యప్పస్వాముల శబరియాత్ర

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో అయ్యప్ప మాలధార స్వాములు దీక్ష పూజలు ముగించుకుని మంగళవారం శబరిమలయాత్రకు బయలుదేరారు. 48 రోజులు భక్తిశ్రద్ధలతో రోజు స్వామివారిని పూజించిన అయ్యప్ప స్వాములకు మోహన్ దాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి శబరిమలకు బయలుదేరారు. తుర్కపల్లి మండల్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య, దత్తాయపల్లి సన్నిధానం గురుస్వామి దేవరుప్పల మల్లేష్, గ్రామ సర్పంచి జేరిపోతుల కరుణాకర్, సన్నిధానం అధ్యక్షుడు ఎర్రోజ్ బిక్షపతి చారి, గురుస్వాములు కిషన్ గురుస్వామి, శ్రీకాంత్ గురు స్వామి, గాదె కృష్ణ, బాలమల్లు, దేవరుప్పల ప్రవీణ్, గురుస్వాములు ఘంట స్వామి, కన్నెస్వాములు, శబరిమల యాత్రకు బయలుదేరే స్వాములకు, నాయకులు, స్వాముల కుటుంబ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శబరియాత్రకు సాగనంపారు.

## ముగ్గుల సంబరాలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించారు. ప్రథమ బహుమతి మామిడి విజయ, ద్వితీయ బహుమతి రాపోలు నాగలక్ష్మి, తృతీయ బహుమతి రాపోలు రూపశ్రీలకు గ్రామసర్పంచ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటి స్వామి, కంకల అర్జున, కట్ట భాను శ్రీ, గాదె ఆదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కారోబార్ తుంగ యాదగిరి, కంకల హరీష్ కుమార్, సురేష్, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవా సమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు, అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజులు మాట్లాడుతూ శ్రీవాసవి సేవా సమితి ద్వారా పేదవర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ ప్రవీణ్‌కుమార్, పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నర్సయ్య, బచ్చు శ్రీనివాస్,తాప్సిఅనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## జువారిలో క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని దొండపాడు గ్రామంలో జువారి సిమెంట్ ఫ్యాక్టరీ నందు రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్‌కు కంపెనీ వారు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా మొదటి బహుమతి విజేత సతీష్ అండ్ టీం, రెండో బహుమతి విజేత షేక్ నజీర్ అండ్ టీం వారికి జువారి సిమెంట్స్ ప్లాంట్ హెడ్ జిఎన్‌బి రావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం, షీల్డ్‌లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కంపెనీ సెక్రటరీ గిడ్డి కిషోర్, మెకానికల్ హెడ్ కెఏ వెంకటేశ్వర్లు, హెచ్‌ఓడిలు, ఎంప్లాయిస్, కాంట్రాక్టర్లు లక్ష్మి నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పక ధరించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగాత తుంగతుర్తి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రజలకు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమ నిబంధనలు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సిఐ నరసింహారావు, తుంగతుర్తి ఎఎస్‌ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మహిళల ఆలోచనలకు వారి రంగవల్లులే ప్రతిబింబాలుగా నిలుస్తాయని ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్‌మియాలు అన్నారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. వార్డు సభ్యులు ముత్తినేని హరిబాబు, గూడెపు వెంకటేశ్వర్లు, బండారు సైదులు, గుండా పుల్లమ్మ, కీత పెద మట్టయ్య, కీత సోమయ్య, సుబ్బయ్య, సైదులు, మహిళలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

### డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** వాహనదారుల నిర్లక్ష్యంతోనే అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోదాడ డివిజన్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా కోదాడ రూరల్ పరిధి రెడ్లకుంట గ్రామం నందు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, వాటి పరిణామాలు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రోడ్డుపై నియమాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పని హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. త్రిబుల్ రైడింగ్ నిర్వహించడం, బైక్ రేస్‌లు పెట్టడం లాంటివి చేయకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంవిఐ, కోదాడ రూరల్ ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, పౌరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్థాయి క్రీడల టార్చి ర్యాలీ



**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలో నిర్వహించిన టార్చి ర్యాలీలో పాల్గొన్న ఎంపిడిఓ టి ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 17న మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో అండర్ 18 సిఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో ఉన్న విద్యార్థులు, యువకులు వ్యసనాల బారినపడకుండా క్రీడల వైపుగా పయనించి చక్కగా ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 22న మండల స్థాయి క్రీడలు నామవరం గ్రామంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల కార్యదర్శులు పి రేణుక, కె బక్కయ్య, సంపత్, మౌనిక పాల్గొన్నారు.

# ఓటర్ హక్కులను కాలరాస్తున్నారు

### జక్కుల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో ఓటర్ల జాబితాల వ్యవహారం తీవ్ర గందరగోళానికి దారి తీసిందని, ఓటర్ల హక్కులను కాలరాస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలో ముసాయిదా ఓటర్ జాబితా, తుది ఓటర్ జాబితాల మధ్య భారీ తేడాలు ఉన్నాయని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు లేకుండానే ఓటర్ల పేర్లను ఒక వార్డు నుంచి మరో వార్డుకు మార్చడం పూర్తిగా అన్యాయమని అన్నారు. ఏళ్లుగా ఇదే ప్రాంతంలో నివసిస్తున్న ఓటర్లను కూడా వేరే వార్డులకు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈ తరహా మార్పులు ప్రజల ఓటు హక్కుతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బ తీస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలతో సంబంధం లేకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఓటర జాబితాల్లో జరిగిన అక్రమ మార్పులను తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ అమర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కప్ ప్రచార ర్యాలీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కప్2026 రెండవ విడత క్రీడా పోటీలను ప్రచార ర్యాలీని తహసిల్దార్ స్రవంతి, ఎంపిడివో లు సరోజ లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 17 నుండి గ్రామ పంచాయతీ స్థాయిలో పోటీలు ప్రారంభమై, మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిలుగా కొనసాగి ఫిబ్రవరి 19నుండి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఎస్‌ఐ చలిగంటి నరేష్, మండల విద్యాధికారి చత్రునాయక్, త్రిపురం అంజన్ రెడ్డి, బండ నర్సిరెడ్డి, మేకపోతుల అఖిల్, చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర రావు, తబ్రేజ్, ఆర్‌ఐ లు ప్రవీణ్, రాంబాబు, జాన్‌కాన్, గుండు సైదులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మున్సిపాలిటి పరిధిలోని నాల్గవ వార్డులో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు, పిండి వంటల పోటీలు, పిల్లలకు పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను దేవినవరాత్రి కమిటి సభ్యులు అందజేశారు. పిండి వంటల పోటీలలో గెలుపొందిన వారికి, పతంగులలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను దాతలు గుండా శ్రీనివాస్, ఏలూరి రాంబాబు, పెద్దారపు శంకర్, ఎలక్ట్రికల్ నర్సింహా, దొంతిరెడ్డి పద్మలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాకం సుజాత, బొడ్డు పద్మావతి, నూకపంగు ఝాన్సీ, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, పద్మశాలి కళ్యాణ మండపం చైర్మన్ బొడ్డు గోవిందరావు, లాయర్ జుట్టుకొండ సత్యనారాయణ, పులిచింతల ప్రభాకర్‌రెడ్డి, పెండెల నాని, మంచికంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## భూసేకరణకు రైతులతో ముఖాముఖి



**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని విభళాపురం గ్రామంలో అన్నారిగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రైతుల నుంచి భూసేకరణ చేయడం ద్వారా పనులు వేగవంతం అవుతాయని ట్రైని డిప్యూటి కలెక్టర్‌లు అనూష, రవితేజ, సూర్యాపేట ఆర్‌డిఓ ఆర్ మాధవరావు రైతులతో జరిపిన గ్రామ సభలో మాట్లాడారు. రైతులకు జిఓ నెంబర్ 120 ప్రకారం 46ఎకరాల 33గుంటల భూమిని సేకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు ప్రతి ఎకరానికి రూ.21లక్షలు మొదలుకొని రూ.25లక్షల లోపు నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని చెప్పారు. ఎస్‌ఆర్‌ఎస్‌పి పేజ్ 2లోని డిబిఎం 71గా పనులు చేయడం జరుగుతుందని వివరించారు. ఎకరానికి రూ.28లక్షలు కావాలని రైతుల నుంచి వచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వానికి నివేధించనున్నట్లు చెప్పారు. రైతులందరూ కలిసి కట్టుగా లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ సుష్మా, గ్రామ సర్పంచ్ గుండ్ల చంద్రకళ, తహసిల్దార్ యం వెంకన్న, డిటి పుష్ప, ఆర్‌ఐలు కర్ణాకర్ రెడ్డి, రమేష్, జిపిఓలు వెంకన్న, జహంగీర్, ప్రసాద్, రమేష్, మల్లయ్య, రైతులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శైలేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటించి ఇతరుల మరణాలు సంభవించకుండా చూడాలని మండల తహసిల్దార్ బి శ్రీకాంత్, ఎంపిడిఒ పల్లపు ఝాన్సీ, ఎస్‌ఐ సైదులు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో రోడ్డు ప్రమాద నివారణ నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జనవరి 13 నుంచి 24 వరకు జరిగే 10 రోజులు జరిగే రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణమూర్తి, సిహెచ్‌ఓ బిచ్చు నాయక్, గ్రామ కమిటి, రోడ్డు సెఫ్టీ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జాతరకు భూమిని వాడుకోవాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలోని సమ్మక్క సారక్క గుడి దగ్గర గల రెండు ఎకరాల భూమిని జాతరకు వాడుకోవాలని, అట్టి భూమిని ఎవరూ ఆక్రమించుకోవద్దని తహసిల్దార్ లూలు నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన గ్రామంలోని భూమిని పరిశీలించి సమ్మక్క సారక్క కోసమే భూమిని కేటాయించినందున ఎవరూ ఇట్టి భూమిని అన్యాక్రాంతం చేయకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, దేవాలయ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### మునగాల సిఐ రామకృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/మునగాల:** అరైవ్, ఎలైవ్ కార్యక్రమం అనేది కేవలం ఒక్క రోజు మాత్రమే కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని మునగాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై, రోడ్డు భద్రత ఉద్యమాన్ని పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండటం, ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా అరైవ్, ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శ్రీను, తిమ్మారెడ్డిగూడెం సర్పంచ్ కొల్లపూడి కనకయ్య, గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, మాజీ ఎంపిపి ముల్కలపల్లి రాములు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ, కొండలు, శివ, పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలి రావాలి




**ప్రజాపక్షం/నాంపల్లి:** ఈనెల18న ఖమ్మంలో భారత గడ్డపై సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం చౌరస్తానందు సిపిఐ బహిరంగసభ వాలు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ సిపిఐ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు.భూమి కోసం,భుక్తి కోసం,వ్యక్తి చాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీదే అన్నారు. మండలం నుండి వందలాదిమంది పార్టీ శ్రేణులు, పార్టీ సానుభూతి పరులు, మహిళలు రైతులు కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొని బారి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## 144 పోలింగ్ కేంద్రాలు ముసాయిదా జాబితా

- కమిషనర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించబడిందని మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో ప్రజల కోసం నోటీసు బోర్డులో పెట్టారు. మున్సిపాలిటిలోని 48 వార్డులకు మొత్తం 144 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. తుది పోలింగ్ కేంద్రాల జాబితా ఈనెల 16న సబ్ కలెక్టర్, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో నోటీసు బోర్డుపై పెడ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, టీపీవో కె.అంజయ్య, టీపీబీవో చరణ్, సాంబయ్య, మనోజ్‌కుమార్, శానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి నవీన్ కోరారు. పట్టణంలోని 47వ వార్డు ఇస్లాంపురంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేశారన్నారు. దేశంలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 30 ఏండ్లుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అబ్దుల్ ఘని, గౌరు విజయ్‌కుమార్, రామ్మూర్తి, అష్ఫల్, కర్నాటి సీతారాములు, మోయిజ్, నాగార్జున, ముజీబ్, నరేష్, మునీర్, అరుణ్ పాల్గొన్నారు.

# యువత దేశవ్యాప్త క్రీడల్లో పాల్గొనాలి




**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రీడలలో యువత పాల్గొనాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఆపార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, పురుషులకు, మహిళలకు కోకో ఆటలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈక్రీడలలో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదన్నారు. ప్రతి గ్రామం నుండి 17 సంవత్సరాల వయ సుగల వారందరూ పాల్గొనవచ్చన్నారు. నియోజకవర్గ స్థా యిలో డ్రా పద్ధతిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని గెలిచిన విన్నర్, రన్నర్‌కు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని తెలిపారు అసెంబ్లీ స్థాయిలో గెలిచిన టీం పార్లమెంటు స్థాయిలో పాల్గొంటారని వివరించారు. అందులో గెలిచిన వారికి ఫిబ్రవరి 7న భువనగిరి పార్లమెంటు స్థాయిలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలీ మసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, మండల అధ్యక్షులు బుడిగె సైదులు, టౌన్ అధ్యక్షులు గర్రె మురళీమోహన్ పిట్టల వెంకట్, నీలం నాగరాజు, పీక వెంకన్న, గుండాల నరేష్, సీనియర్ నాయకులు జిల్లా డాకయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, కొండేటి శ్రీను, ఉప్పల నాగరాజు, పంజాల సైదులు, బోనగిరి వెంకటేశ్వర్లు, మునుగోటి నవీన్ పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ వ్యతిరేకత విధానాలను ఎండగట్టాలి




**ప్రజాపక్షం/నకిరేకల్ :** కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు వంటేపాక వెంకటేశ్వర్లు విమర్శించారు.ఈ నెల 8 నుంచి17 వరకు నిర్వహిస్తున్న ప్రచార జీపు జాతను, అలాగే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచార కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సిఐటియు కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సిఐటియు మండల కమిటీ సభ్యుడు రామచంద్రూ అధ్యక్షతన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని అన్నారు. నూతన విద్యుత్ సవరణ చట్టం ద్వారా రైతులు, పేదలకు నష్టం జరుగుతుందని, మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్య విభేదాలు పెంచుతున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 వరకు దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ నెల 19న నల్లగొండలో జరిగే భారీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాములు, వీరయ్య, రాంబాబు, నాగమణి, సుభాషిని, సైదులు, నరసింహ, జానీ, మైసూరు కృష్ణ, జిల్లా గిరి పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిసిలు అర్హులు కారా?: లింగంగౌడ్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిసిలు అర్హులు కారా అని బిసి జెఎసి కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎవరిని నియమించకపోవడంలో ఆంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి లకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిసి ని ప్రకటించాలని, దీని కోసం కాంగ్రెస్ పార్టీలో ఉన్న బిసిలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పై ఒత్తిడి తెచ్చి తిరుగుబాటు చేయాలని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ బీసీలను వాడుకోవడం ఆ తరువాత పక్కన సర్వసాధారణమైందన్నారు. బీసీలను విస్మరించే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# బ్యాంకు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి



ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజల ఆర్థిక అవసరాలను సత్వరంగా తీర్చే విధంగా బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఆలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నకిరేకల్ శాఖను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కోఆపరేటివ్ బ్యాంకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నవ్యాపారులు, రైతులు, స్వయం ఉపాధి వర్గాలకు ఈ బ్యాంకు ద్వారా తక్కువ సమయంలో రుణాలు, డిపాజిట్ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసంతోనే కోఆపరేటివ్ బ్యాంకులు నిరంతరంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, కౌన్సిలర్ గాజుల సుకన్య, రాచకొండ సునీల్, బ్యాంకు చైర్మన్ తడకరమేష్, కార్యనిర్వాహణాధికారి సీత శ్రీనివాస్, శాఖ మేనేజర్ కర్నాటి మల్లికార్జున్ బ్యాంకు వైస్ చైర్మన్ సూర్యపల్లి రమేష్ డైరెక్టర్లు పల్లె హరిశంకర్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు యల్లస్వామి, బిట్టు భాస్కర్, పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాలరాఘవరెడ్డి, మురారి శెట్టి కృష్ణమూర్తి వట్టిపల్లి వీరు యాసరపు వెంకన్న పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా రవీందర్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపల్ కేంద్రం 3వ వార్డు మూసీ రోడ్‌కు చెందిన నిరుపేద కార్మికుడు పట్టేటి దేవదాస్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మృతుని నివాసానికి చేరుకుని పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ప్రమోద్, సురేష్, జానీ, గిరి, సతీష్, నివాస్, నాగరాజు, కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## కృష్ణయ్య మృతి మున్సిపల్ చైర్మన్ నివాళి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ పరిధిలోని వాసవి నగర్‌కు చెందిన తంతెనపల్లి కృష్ణయ్య మృతి చెందడంతో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ వారి పార్థవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః సంతకాల సేకరణ చేస్తున్న రైతసంఘం నాయకులు(13సిటిఎల్06)

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

బొంతల చంద్రారెడ్డి

**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టం, విబిజి రామ్‌జీ చట్టం బిల్లులను రద్దు చేయాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు అరూరి శ్రీను, మల్లం మహేష్, నరేష్, నెలికంటి నర్సింహ్మా, నాతి కిరణ్, దేశబోయిన స్వరూప పాల్గొన్నారు.

## ఆలయం ముందు సంక్రాంతి సంబురాలు

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో గల కనకదుర్గ ఆలయం ముందు మంగళవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు జరిగాయి. ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో భోగి మంటలను ఏర్పాటు చేశారు. హరిదాసు వేషధారణ, గంగిరెద్దుల ఆట సంక్రాంతి ప్రశస్తిని చూపరులకు మరోసారి తెలియజేశారు. అంజనేయులు భోగి మంటలను వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు వీధుల వెంట ప్రదర్శించారు. దౌలతాబాద్ వాసుదేవ శర్మ, పట్టణ ప్రముఖులు హనుమంతు, వెంకటేశ్వర్లు, ఆ లయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా నిరసన

కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున్ రెడ్డి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జనవరి 16న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున్ రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారె డిడ భవన్‌లో ఎస్‌కెఎం సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించిందన్నారు. మోదీ ప్రభుత్వం ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ మరోపక్క కార్పోరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జనవరి 14న సూర్యాపేట జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో భోగి మంటల్లో బిల్లు పత్రాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మోటారు సైకిల్ ర్యాలీ జరుగుతుందని ఈ కార్యక్రమాలలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్లు మట్టిపెల్లి సైదులు, కునుకుంట్ల సైదులు, ప్రజాసంఘాల జిల్లా నాయకులు వెల్పుల వెంకన్న పాల్గొన్నారు.

# ఉప్పల మల్సూర్ జీవితం ప్రజా సేవకు అంకితం

పూర రామ్మూర్తి యాదవ్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజాప్రతినిధిగా ప్రజల సేవలో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ అని సూర్యాపేట పూర్వ విద్యార్థుల పూర్వ విద్యార్థి మిత్రమండలి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, అధ్యక్షుడు నల్లకుంట్ల అయోధ్యలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సూర్యాపేట నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచి ప్రజలకు సేవ చేయడమే కర్తవ్యంగా పనిచేశారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని నల్లాలబావి వద్ద ఉప్పల మల్సూర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. ఉప్పల మల్సూర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. బివిఎన్‌రెడ్డి, ధర్మభిక్షం, మల్లు స్వరాజ్యం, ఉప్పల మల్సూర్, నర్రా రాఘవరెడ్డి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్, డేగల జనార్ధన్, నాతి సవిందర్, జిలకర చంద్రమౌళి, విద్యాసాగర్, సొరగండ్ల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/పాలకవీడు:** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్‌ఐ కోటి అన్నారు. మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన కల్పించారు. అరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, డిఫెన్స్‌గా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని, సీటుబెల్టు పెట్టుకోవాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదమన్నారు.



వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని, తప్పుడు మార్గంలో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడావారోత్సవాలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ 2025 అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. సిఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభను వెలికితీసే అవకాశముంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రరావు, చింతలపాలెం ఎస్‌ఐ సందీప్ రెడ్డి, ఎంపిఒ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువత అంబాసిడర్‌గా నిలవాలి

**ప్రజాపక్షం/కోదాడ:** రోడ్డు ప్రమాదాల నివారణలో యువత అంబాసిడర్‌గా ఉండాలని కోదాడ ట్రాఫిక్ ఎస్‌ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన అరైవ్, ఎలైవ్ కార్యక్రమం నిర్వహించారు. యువతకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల బారినపడి యువత అధికంగా మరణిస్తున్నారని, యువత రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెంట్ ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహజ్యోతి పత్రాలు అందజేత

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పత్రాలను గ్రామ సర్పంచ్ చెనగాని సాంబయ్య మంగళవారం అందజేశారు. ప్రభుత్వం అర్హులైన వారందరికి గృహజ్యోతి పథకం కింద విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాలపై విద్యుత్ భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## వాహన జరిమానాలు మార్పుకోసమే



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామంతో మండలంలో ముందుకు తీసుకెళ్తామని దీని ద్వారా రోడ్డు భద్రతా నియమావళిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని గరిడేపల్లి ఎస్‌ఐ చలిగంటి నరేష్ అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని కల్మల్‌చెర్వు రోడ్డు నందు ఆటో డ్రైవర్లకు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కావాలని, ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. హెల్మెంట్ వినియోగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదమన్నారు. ప్రతి వాహనానికి అనుమతి పత్రం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎస్‌ఐ సందీప్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగ నియంత్రణ పాటించాలన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రరావు, చింతలపాలెం ఎస్‌ఐ సందీప్ రెడ్డి, ఎంపిఒ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/మోతె :** ఉప్పల మల్సూర్ విగ్రహం రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేసి అధికారికంగా వేడుకలు చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎస్‌కె నజీర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ 27వ వర్ధంతి సందర్భంగా మల్సూర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా కొనసాగుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికి ఎలాంటి మచ్చలేకుండా పని చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్‌గా కూడా ఏకగ్రీవంగా ఎంపిక అయినా, జీవితం చివరలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగించిన వ్యక్తి నేటి తరాలకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాంపాటి శ్రీనివాస్, మల్సూర్ కుటుంబ సభ్యులు కొమురక్క, నాయకులు జానయ్య, వెంకన్న, నరేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎఫ్‌పివోను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** నరేంద్రమోదీ సారథ్యంలో భారతీయ జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ రైతుల పాలి కల్పవృక్షమని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బిజెపి జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని పొనుగోడు ప్రాథమిక సహకార సంఘంలో రూ.2వేలు చెల్లించి ఎఫ్‌పివో సభ్యత్వం తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ అనేది సన్న, చిన్న కారు రైతులు, పాల ఉత్పత్తిదారులు, మత్స్యకారులు, చేనేత కార్మికుల వంటి ప్రాథమిక ఉత్పత్తిదారులు ఏర్పరుచుకునే చట్టపరమైన సంస్థ అన్నారు. ఇది సభ్యుల ప్రయోజనం కోసం ఉత్పత్తి, మార్కెటింగ్, ప్రాసెసింగ్ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంఘ సభ్యుల ప్రయోజనం కోసం 15 లక్షల రూపాయలు అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశం మండలంలోని పొనుగోడు సంఘానికి దక్కిందని రైతులందరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ఉపేందర్, స్టాఫ్ అసిస్టెంట్లు బచ్చు శ్రీనివాస్, నక్క సురేష్, తెల్లగొర్ల వీర్రజు, నందిపాటి మట్టయ్య, చామకూరి అంజి పాల్గొన్నారు.

## బాలాజీ మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



**ప్రజాపక్షం/మునగాల:** బిఆర్‌ఎస్ నాయకులు ధారవత్ బాలాజీ మృతి చాల బాధకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు బాలాజీ మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలాజీ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య, ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు,వార్డు మెంబర్ మెలుగూరి నాగరాజు, బిఆర్‌ఎస్ నాయకులు బొంతు మోహన్‌రావు, కొర్ర మాలు, బాణోతు సురేష్‌బాబు, కోట్యానాయక్, ధర్మానాయక్, నాగేశ్వరరావు, పవన్ నాయక్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: సిండస్ కంపెనీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్యూరిటీ సర్వీస్ విభాగంలో ఎన్నో ప్రత్యేక సేవలు అందిస్తూ దూసుకుపోతున్న నేపథ్యంలో నూతన సంవత్సర క్యాలెండరను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ ఆవిష్కరణలో నల్లగొండ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి,డీఈఓ భిక్షపతి, ఏఓమోతీలాల్, సిండస్ కంపెనీ ఎండికంచనపల్లి శివప్రసాద్, దీక్షిత్ ఉన్నారు.

## కవిత జ్ఞాపకార్థంగా అన్నదానం



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: ప్రతిరోజు ఉచిత భోజనంలో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 476 రోజున ఐత రాజు కవిత జ్ఞాపకార్థంగా భర్త ఐతరాజు రామకృష్ణ 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాటసారులకు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కవిత కుమారులు కూతురు మొత్తం కుటుంబ సభ్యులు, ప్రముఖ పేపర్ విలేకరి బండారు రాంబాబు, పాల్గొని, నిజమైన నిరుపేదల ఆకలి తీర్చటం గొప్ప సంతోషంనీ ఇచ్చిందన్నారు. ఇంతటి పెద్ద కార్యక్రమం నడుపుతున్న ధైద నాగరాజుకి ధన్యవాదములు తెలిపారు. మా ముఖ్యమైన రోజులని ఇక్కడ జరుపటం పుణ్యంకర్యంగా భావిస్తాం అని తెలిపారు.

## భోగి పండుగకు ముస్తాబు



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: పట్టణంలో సర్పంచ్ జెర్రిపోతుల భరత్ సమక్షంలో భోగి పండుగ ను పునస్కరించుకుని వేదకల కోసం స్థానిక దసరా గుడి వద్ద ఏర్పాట్లు చేశారు. సంక్రాతి పండుగ ప్రప్రథమంగా భోగి మంటల సంబరాలు జరుపుకోవడం చాలా ఆనంద వాతావరణం ఏర్పడుతాదని పట్టణ ప్రజలు పట్టణ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్

ప్రజాపక్షం/డిండి: హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయొద్దని డిండి ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. మంగళవారం డిండి పట్టణంలోని ప్రజలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల నెల 2026లో భాగంగా డిండి గ్రామంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు.





## ఖమ్మం బహిరంగ సభ వాల్‌పోస్టర్ విడుదల

ప్రజాపక్షం/మోత్కూర్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను పూర్తి చేసుకుని 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా 18న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ మోత్కూరు మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ కోరారు. మంగళవారం మోత్కూరు పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని నాటి పరిస్థితులలో దున్నేవాడికే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీ అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కార్మికులు, కర్షకుల కోసం పోరాడే పార్టీ అన్నారు. గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీ నరసయ్య, చేనేత సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, బిసి సంఘం మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, ఏండి అబ్బాసలిఎడ్ల ఆనందు, గంగాదేవి చంద్రయ్య, బోయిని గణేష్, మర్రి ప్రశాంత్, కాశమేని చంద్రయ్య, ఆలకుంట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుడిబుడి అడుగులతో తండ్రికి వీడ్కోలు



ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సురేష్ సోమవారం మృతి చెందాడు.అనారోగ్య కారణంగా మరణించిన సురేష్‌కు భార్య ఒక కుమారుడు, వృద్ధ వయసుగల తల్లి ఉన్నారు. సురేష్ మృతితో కుటుంబములో విషాదఛాయలు అలుముకున్నాయి. మొదటినుండే వీరిది బీద కుటుంబం కావడంతో అతని మృతి కుటుంబానికి శోకాన్ని మిగిల్చింది.గ్రామ ప్రజలు తోచిన సహాయం చేస్తున్నప్పటికీ వారి కుటుంబం నిలబడటానికి అందరి సహాయం అవసరమని గ్రామస్తులు కోరుతున్నారు తోచిన సహాయంతో కుటుంబానికి అండగా నిలబడటానికి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ప్రాజెక్టుల ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/చండూరు: ఎన్నికల సమయంతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాయమాటలు చెప్పుతూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకరు నీళ్లమంత్రి ఒకరు రోడ్ల మంత్రి ఉన్న జిల్లా అభివృద్ధి కోసం చేసింది ఏమిలేదని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని క్రిష్టరాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టులు పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నేపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, ఎత్తపు మధుసూధన్‌రావు, పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, చండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, యువజన అధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావు, నాయకులు రావిరాల నగేష్, ఇరిగి రామన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్, ఎలైవ్ నిరంతర రోడ్డు భద్రత ఉద్యమం

### జిల్లా ఎస్‌పి కె.నరసింహ



ప్రజాపక్షం/సూర్యాపేట : అరైవ్ ఎలైవ్ (సురక్షిత గమ్యం సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని జిల్లా ఎస్‌పి కె.నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కిరాణ ఫ్యాన్సీ మర్చంట్ హాల్‌లో నిర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం, ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు, పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని స్పష్టం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. అనంతరం రోడ్డు భద్రతపట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్‌టిఓ జయప్రకాష్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, ఆర్‌టిసి డిఎం సునీత, జిల్లా ఆసుపత్రి ఆర్‌ఎంఓ గీతావాణి, ఆర్ఐ ప్రశాంతి, ఎస్ఐలు సాయిరాం, ఏడుకొండలు, మహేందర్, ఐలయ్య, వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్రాంతికి ప్రతీక ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/మాడుగులపల్లి : సంక్రాంతికి ప్రతీక ముగ్గుల పోటీలు అని స్థానిక ఎంపిడిఓ వంశీధర్ అన్నారు. మాడుగులపల్లి మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమా (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఇట్టి పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపిడిఓ వంశీధర్ హాజరై గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈయొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, వార్డు సభ్యులు గవ్వ రవీందర్ రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లా రెడ్డి, కట్ట ఎస్ అన్నా రెడ్డి, చింతకుంట్ల సైది రెడ్డి, రవి, మధు, భార్గవ్‌లు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/మర్రిగూడ: పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వము అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 57మందికి, మంగళవారం స్థానిక కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్లో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్,ఎంపీడీవో సిజీ మున్నయ్య,ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు, అన్ని గ్రామాల సర్పంచులు, వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్,లప్పంగి నరసింహ, అంబోతు సీతారాం నాయక్,కమ్మ చిచ్చు వెంకటేష్ లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రవీణ్ ఇటీవల అకాల మరణం చెందడంతో మంగళవారం ప్రవీణ్ కుటుంబానికి 20162017 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి స్నేహితులు రూ. 23,100, 50కేజీల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దార స్వామి, లక్ష్మణ్, పవన్, మధు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు

ప్రజాపక్షం/దేవరకొండ: రాష్ట్ర, నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు.

# జాన్‌పహడ్ దర్గా ఉర్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

**ప్రజాపక్షం/పాలకవీడు/హుజూర్‌నగర్:** ఈనెల 22, 23,24వ తేదీలలో నిర్వహించే హజ్రత్ జాన్ పాక్ షహీద్ దర్గా ఉర్సుకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం పాలకవీడు మండలంలో జాన్‌పహడ్‌లో జరిగే ఉర్సు ముందస్తుకు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం జాన్‌పహడ్‌లోని జెపిఎస్ ఫంక్షన్ హాల్‌లో కలెక్టర్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ శూన్యంపహడ్ నుండి జాన్‌పహడ్ దర్గా వరకు రోడ్లు గుంతలతో ఉందని, ఉత్సవాల్లోపు మరమ్మతులు చేపట్టాలని, గొల్లబాయ గుట్ట వద్ద లైటింగ్ అలాగే పరిసర ప్రాంతాల్లో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఉర్సుకు లక్షలలో భక్తులు వస్తారని, తగిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు కనబడే విధంగా ధరల పట్టికను అన్ని చోట్ల ప్రదర్శించాలని వక్ఫ్‌బోర్డు అధికారులను ఆదేశించారు. జాన్‌పహడ్ దర్గా పరిసర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తొలగించాలన్నారు. పోలీస్‌శాఖ భక్తులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాలను పార్కింగ్ చేపించాలని, ట్రాఫిక్‌ను, భక్తులను నియంత్రించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటి కలెక్టర్లు అనూష, రవితేజ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గవర్నర్ రాకకు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

త్వరలోనే రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని మఠంపల్లి మండలం మట్టపల్లిలో వేంచేసిన శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి పుణ్యక్షేత్రానికి దర్శనార్థం రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మట్టపల్లిలో గవర్నర్ రాక ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్‌కు



ఆలయ పండితులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను, ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్లపై ఎక్కడైన గుంతలు లేకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటి కలెక్టర్లు అనూష, రవితేజ, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనాధికారుల రాష్ట్ర కోశాధికారిగా బాలకృష్ణ

**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలనాధికారుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్‌రావు, రాష్ట్ర కోశాధికారిగా గుర్రాల బాలకృష్ణ ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్రాల బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన కోశాధికారి బాధ్యతకు తగిన న్యాయం చేస్తానని, గ్రామ పాలనాధికారుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

**ప్రజాపక్షం/నాంపల్లి:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు అన్నారు. మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల గ్రౌండ్ నందు మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు క్రీడారంగంలో తగిన అవకాశాలను కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య, బచ్చనబోయిన కృష్ణ, పచ్చిపాల నరసింహ,వట్టికోటి చంద్రమౌళి, ఫీల్డ్ అసిస్టెంట్ బుషిపాక నగేష్ జల్లెల్ల వెంకటయ్య, ఏకుల రమేష్, గొల్లబోయిన బిక్షం,నల్లవెల్లి సుందర్, పాస్టర్ రాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పాలన షురూ

**ప్రజాపక్షం/నాంపల్లి:** గ్రామ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మండలం మంగళవారం తుమ్మలపల్లి స్థానిక సర్పంచ్ వాకిటి ప్రమీల మహేష్, ఉప సర్పంచ్ రంగారావు అన్నారు.గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గ సమావేశంలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్య ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా వార్డుల పరిదిలో ఏళ్ళ తరబడిగా మురికి కాల్వలో పేరుకుపోయిన చెత్త, మురుగును జేసిబి సహాయంతో తొలగింపు పనులను ప్రారంభించారు. తొలగించిన చెత్త,వెంటనే ట్రాక్టర్ల ద్వారా ఊరి బయటకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులలో మురికి కాల్వలు శుభ్రం చేయిస్తానని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ కందికట్లే వెంకటేష్, సుభద్రమ్మ, చిరంజీవి, సత్యనారాయణ, లింగయ్య, లక్ష్మయ్య, గోవర్ధన్, వెంకటేశ్వరరావు, వెంకటయ్య, మహేష్, మారయ్య తదితరులు పాల్గొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉరిపాక వెంకటయ్య, తిరుమలేష్, మారయ్య, రాములు, నరసింహ, అంతయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# చిట్యాలలో 24 పోలింగ్ కేంద్రాలు

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికలకు గాను ఓటర్ల సౌకర్యార్థం అధికారులు 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను ఈ రోజు మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. 1వ వార్డు ఓటర్ల కోసం స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 2 కేంద్రాలు, 2వ వార్డు ఓటర్లకు గాను మార్కెట్ యార్డు ఆవరణలో గల పశువైద్యశాలలో 2, 3వ వార్డు వారి కోసం ప్రాతమిక పాఠశాలలో 2, 4, 5వ వార్డు వారికి లొయోలా హైస్కూల్‌లో 4 కేంద్రాలు, 6వ వార్డులో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో 1, వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో 1, 7వ వార్డు ఓటర్లకు ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో 2, 8వ వార్డు వారికి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో 2, 9, 10వ వార్డుల వారికి సెయింట్ మేరీ పాఠశాలలో 4, 11 మరియు 12 వార్డు ఓటర్ల కోసం 4 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు.



# ఆర్థిక సహాయంగా బియ్యం అందజేత



**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల పెద్ద చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావులు చేరొక 50కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న, వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్, సంగినేని సురేందర్, గోవర్ధన్, నాయకులు కర్ణాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, వీరమల్ల యాదగిరి, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండంతో స్పందించిన సర్పంచ్ కటికం వేణు మంగళవారం రాత్రి గ్రామ సిబ్బందితో దోమల మందు ఫాగింగ్ స్ప్రే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను కాపాడుతూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాల్లోని గుంతలలో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కటికం ఆశ రమేష్, చామకూరి గురుస్వామి, నేలపట్ల వెంకటేశ్వర్లు, అంజి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రిలో ప్రసవిస్తే ప్రజలకు మరింత నమ్మకం



## జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రభుత్వాసుపత్రిలో ఉద్యోగులు ప్రసవించడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శృతి మంగళవారం ఉదయం నేరేడుచర్ల పిహెచ్‌సిలో పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మంగళవారం రాత్రి పిహెచ్‌సిలో ఉన్న శృతిని అభినందించి బేబి కిట్‌ను అందజేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్‌వో వెంకటరమణ, డాక్టర్ నాగిని, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రశంసా పత్రం అందజేత

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు రెండు వందల యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు విద్యుత్ ఏఈ కందరబోయిన సైదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మంగళవారం బొడ్రాయి సెంటర్ నందు గృహజ్యోతి పథకం అర్హులైన కుటుంబాల లబ్ధిదారులకు ప్రశంసా పత్రాలు అందజేసి మాట్లాడారు. విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో 52లక్షల 62వేల 498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధిపొందుతున్నారని చెప్పారు. ఈ పథకం ప్రారంభం నుండి



నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ.35 93 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ సాయిబాబా, విద్యుత్ లైన్‌మెన్ వీరబాబు, ఆర్టిజన్లు వెంకట్‌రెడ్డి, నర్సయ్య, జోనేష్,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బీబీనగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం మంగళవారం పట్టణంలోని మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోలి ప్రణీతా పింగళి రెడ్డి మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో చదువుతో పాటు అని రంగాల్లో ముందున్నారని సంక్రాంతి పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు గోలి ప్రణీత పింగళి రెడ్డి వారి సహకారంతో మొదటి బహుమతి రూ.5000, రెండో బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.2000 వాటితో పాటు ప్రతి ఒక్కరికి పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజల శ్రీనివాస్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మంగ అశోక్, ఆకుల రాజ్యలక్ష్మి , రొడ్డ యమునా తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా ఎక్స్‌యువి సెవన్ ఎక్స్ జీరో కారు ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహీంద్రా కంపెనీ వారు మార్కెట్లోకి నూతన వాహనాలు తీసుకురావడం చాలా అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్‌పి నరసింహ అన్నారు. మంగళవారం పట్టణంలోని మనోరమ హోటల్ ఆవరణలో నూతన వాహనాలను కంపెనీ యాజమాన్యులతో కలిసి లాంచ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో మహీంద్రా ఎక్స్ యు వి7 ఎక్స్ జీరో, ఎక్స్ ఈ వి 9ఎస్ వాహనాలు ఫీచర్ ప్లాన్ తో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలాఅభినందనీయమన్నారు. వాహనాదారులు అడ్వాన్స్ ఫీచర్ ప్లాన్ ను కోరుకుంటున్నారని వారికి అనుకూలంగా కంపెనీవారు తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ ఆదిరెడ్డి, మహేందర్ షోరూమ్ జి ఎం.సుధాకర్, ఎండి.విజయ్ కుమార్, మేనేజర్ రుద్ర,సేల్స్ మెన్ శ్రీనివాస్ సైదులు, సిబ్బంది షర్మిల శ్రీలత ప్రదీప్ అనిత సాయి సంధ్య తదితరులు పాల్గొన్నారు.